క్లుప్తంగా

బాధ్యతల స్వీకరణ

గుండాల : మండల తహసీల్దార్‌గా ఎల్.మంగ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఆమె వెంట డిప్యూటీ తహసీల్దార్ దాస శ్రీనివాస్ ఉన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

వలిగొండ : మండలకేంద్రానికి చెందిన పలువురు మేర సంఘం సభ్యులు మంగళవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆదిమూలం సోమేశ్, వెంపటి రాజు, వెంకటేష్, రమేష్, వెంకటేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇంటింటికీ మొక్కల పంపిణీ

యాదగిరిగుట్ట: మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో ఇందిరా వికలాంగుల కాలనీలో ఇంటింటికీ కౌన్సిలర్ దండబోయిన అనిల్‌యాదవ్ మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆశ వర్కర్లు నిర్మల, మున్సిపల్ ఆర్‌ఐ ఇస్తారి, కృష్ణ, లక్ష్మీ, పద్మ, సుంచు కార్తీక్, కారింగుల వేణు, ఉపేందర్ పాల్గొన్నారు.

గోశాలకు నిమ్మ మొక్కలు అందజేత

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ గోశాలకు హైదరాబాద్‌కు చెందిన నర్సింగ్ యాదవ్ 200 హైబ్రిడ్ నిమ్మ మొక్కలను మంగళవారం ఆలయ ఉప ప్రధానార్చకులు మాధవచార్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ గోశాల ఎంతో పవిత్రమైందన్నారు.

హక్కుల సాధనకు పోరాడాలి

వలిగొండ : గీత కార్మికులు తమ హక్కుల సాధనకు పోరాడాలని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోలగాని జయరాములు అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మద్దెల రాజయ్య, గాజుల ఆంజనేయులు, రాగీరు కృష్ణయ్య, రేఖలు లక్ష్మీనారాయణ, పలుసం స్వామి, అంజయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగుల అందజేత

మోత్కూరు : మండలంలోని దాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రాజమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం బ్యాగులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీ రాజమాత ఫౌండేషన్ ప్రతినిధులు ఉదయ్‌రెడ్డి, మనోజ్‌రెడ్డి పాల్గొన్నారు.

ముగిసిన శిక్షణ

బీబీనగర్: మండల పరిషత్ కార్యాలయంలో యూపీఎస్, పీఎస్ ఉపాధ్యాయులకు కొనసాగుతున్న మౌలిక భాష, గణిత సామర్థ్యాల సాధన (ఎఫ్ఎల్ఎన్) శిక్షణ కార్యక్రమం మంగళవారం ముగిసింది. కార్యక్రమంలో ఎంఈఓ నాగవర్ధన్‌రెడ్డి, జిల్లా అకాడమిక్ అధికారి శ్రీనివాస్, కమ్యూనిటీ మొబులైజేషన్ అధికారి జోసఫ్, కోడైరెక్టర్ యాదగిరి, ఇన్‌చార్జీ ఎలజబెత్, జిల్లా పరిశీలకులు శైలజ పాల్గొన్నారు.

గద్దర్ మృతికి సంతాపం

భువనగిరిటౌన్ : ప్రజా యుద్ధ నౌక గద్దర్ మృతికి సంతాపం తెలుపుతూ సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, కొల్లూరు రాజయ్య, సోమన సబిత, పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, చింతల మల్లేశం, చింతల పెంటయ్య, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని 12వ వార్డు భావనారుషిపేటకు చెందిన చేనేత కార్మికుడు వలందాస్ గోవర్ధన్ క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు. మంగళవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సహకారంతో రూ.10వేల ఆర్థిక సాయాన్ని కౌన్సిలర్ దేవరాయ కుమార్ అందజేశారు. కార్యక్రమంలో గణేశ్, పాండు, లక్ష్మీకాంత్, నగేశ్, శంకర్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల పరిధిలోని కోటమర్తి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యూత్ ఉపాధ్యక్షుడు లతీఫ్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సహకారంతో రూ.50 వేల ఆర్థికసాయాన్ని మంగళవారం జెడ్పీటీసీ శ్రీరాములు జ్యోతి అయోధ్య, విష్ణువర్ధన్ అందజేశారు. కార్యక్రమంలో నరేష్, బయన్న, నరేష్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని కూరెల్లలో గ్రామానికి చెందిన ఎరుకల మత్స్యగిరి ఇటీవల మృతి చెందాడు. సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య యాదవ్ మంగళవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఎర్కల స్వామి, శంకరయ్య, కూరెల్ల రమేష్, ఉప్పల నర్సింహ, అశోక్ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

రామన్నపేట : అఖిలభారత యాదవ మహాసభ మండల కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తిరుగుడు మల్లికార్జున్, ఉపాధ్యక్షులుగా కల్లూరి నగేష్, సింగనబోయిన జంగయ్య, ప్రధానకార్యదర్శిగా జంగిలి నర్సింహ, సహాయ కార్యదర్శులుగా దాసరి నర్సయ్య, బెల్లి లింగస్వామి, కోశాధికారిగా మేడబోయిన శ్రీను, అధికార ప్రతినిధులుగా కన్నెబోయిన నర్సింహ, పోచబోయిన మల్లేశం, కమిటీ సభ్యులుగా పండుగ నాగేష్, కడారి భిక్షం, నీల ఐలయ్య, ఆవుల పర్వతాలు, కన్నెబోయిన వెంకన్న, కైలాసం, సత్తయ్య, తీర్పాల మల్లయ్య, నర్సింహ, గోగు హరిప్రసాద్, సల్ల శంకరయ్య, సత్తయ్యలను ఎన్నుకున్నారు.

బీటీ వేశారు.. సీసీ మరిచారు

- రామన్నపేట మండల కేంద్రం నుంచి జైకేసారం వరకు అసంపూర్తిగా పనులు
- రోడ్డు మరమ్మతులకు రూ.4.15కోట్లు మంజూరు


సిరిపురం-వెల్లంకి గ్రామాల మధ్య పూర్తయిన బీటీ రోడ్డు


సిరిపురం గ్రామంలో సీసీ వేయకపోవడంతో బురదమయంగా మారిన రోడ్డు

రామన్నపేట: మండల కేంద్రం నుంచి సిరిపురం, వెల్లంకి, సర్నేనిగూడెం గ్రామాల మీదుగా జైకేసారం వరకు చేపట్టిన రోడ్డు మరమ్మతు పనులు అసంపూర్తిగా ఉన్నాయి. మొత్తం 14కి.మీ. గల ఈ రోడ్డు మరమ్మతుల కాంట్రాక్ట్ దక్కించుకున్న కాంట్రాక్టర్ యుద్ధప్రాతిపదికన బీటీ వేసినప్పటికీ.. అక్కడక్కడ సీసీ రోడ్డు వేయాల్సి ఉండగా పనులు పూర్తిచేయకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. రామన్నపేట మండల కేంద్రం నుంచి చౌటుప్పల్ డివిజన్ కేంద్రానికి చేరుకోవడానికి ఈ రోడ్డు చాలా అనువైనది. ఐదేళ్ల క్రితం ఈ రోడ్డుకు మరమ్మతులు చేసినప్పటికీ గత రెండేళ్లుగా కురిసిన వర్షాలు, భారీ వాహనాల రాకపోకలతో రోడ్డు చాలా చోట్ల దెబ్బతింది. వెల్లంకి–జైకేసారం గ్రామాల మధ్య రోడ్డు మరీ అధ్వానంగా మారింది. దీనికి తోడు రైతులు పైప్‌లైన్ వేయడానికి ఎలాంటి అనుమతులు లేకుండా రోడ్డును తవ్వడంతో గుంతలు ఏర్పడ్డాయి. వీటికి తోడు సర్నేనిగూడెం నుంచి జైకేసారం వరకు అనధికారికంగా వేసిన స్పీడ్ బ్రేకర్లు ముప్పై వరకు ఉండేవి. దీంతో ఈ రోడ్డు మరమ్మతులకు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య రూ.4.15కోట్లు మంజూరు చేయించారు. టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ జూన్ రెండో వారం వరకు పూర్తిస్థాయిలో బీటీ రోడ్డుకు మరమ్మతులు చేశాడు. వర్షపు నీరు నిలిచి రోడ్డు త్వరగా దెబ్బతినే చోట అధికారులు సీసీ రోడ్డు వేయాలని ప్రతిపాదించారు. కానీ నేటికీ సీసీ పనులు మొదలు పెట్టలేదు. సీసీ రోడ్డు వేయకుండా వదిలిన చోట వర్షపు నీరు నిలిచి బురదమయమై ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. అధికారులు స్పందించి సీసీ ప్రతిపాదించిన చోట త్వరగా పనులు పూర్తి చేయించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

సీసీ రోడ్డు వేయాలి



బీటీ మరమ్మతు పనులు త్వరితగతిన పూర్తి కావడం సంతోషదాయకం. సిరిపురం గ్రామం ప్రారంభం నుంచి రామాలయం ఆర్చ్ వరకు రోడ్డు బాగా దెబ్బతింది. వర్షాలకు నీరు నిలిచి బురదమయంగా మారుతోంది. ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి పడిపోతున్నాయి. సీసీ పనులు పూర్తి చేసి ఇబ్బందులు తొలగించాలి.

– కంకల శేఖర్, సిరిపురం

త్వరలో సీసీ రోడ్డు పనులు చేపడతాం



బీటీ మరమ్మతులు పనులు అనుకున్న దానికంటే వేగంగా నాణ్యతగా జరిగాయి. బీటీ పనులు పూర్తి కాగానే సీసీ పనులు ప్రారంభించే విధంగా ప్లాన్ చేశాం. వర్షాలు మొదలు కావడంతో పనులు చేపట్టలేదు. వర్షాలు తగ్గాక సీసీ రోడ్డు పనులు ప్రారంభించి పూర్తిచేస్తాం.

– బి. గాలయ్య, పంచాయతీరాజ్ ఏఈ, రామన్నపేట

అన్నివర్గాల సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయం


చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

చౌటుప్పల్ : అన్నివర్గాల సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయమని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని దేవలమ్మనాగారం గ్రామానికి చెందిన సలీంఖాన్, కొయ్యలగూడెంకు చెందిన మున్నీబేగంలకు మైనార్టీ బంధు పథకం కింద మంజూరైన రూ.లక్ష చెక్కులను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం సీఎం కేసీఆర్ అనేక పథకాలు ప్రవేశపెడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, కౌన్సిలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండి.బాబాషరీఫ్, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, గ్రందాలయ చైర్మన్ ఊడుగు మల్లేష్, కౌన్సిలర్లు సుల్తాన్ రాజు, తాడూరి శిరీషప రమేష్, నాయకులు ఊడుగు రమేష్, పస్తం గంగరాములు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే

మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలోని 13వ వార్డు పరిధిలోని పలు కాలనీల్లో మంగళవారం ఆయన పర్యటించారు. స్థానికులతో కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కాలనీకి సీసీరోడ్డు, మురికి కాలువల నిర్మాణం చేయడమే లక్ష్యమన్నారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు సుల్తాన్ రాజు, ఎండి బాబాషరీఫ్, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ ఊడుగు మల్లేష్, నాయకులు పాశం సంజయ్‌బాబు, తాడూరి పరమేష్, బొడిగె బాలకృష్ణ, శెవగోని వెంకటేశం, గునమోని మల్లేష్, మహేష్, రామచంద్రం, జంగయ్య, నర్సింగ్‌రావు, నర్సింహ, సత్తిరెడ్డి పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

యాదగిరిగుట్ట: బాలల పరిరక్షణ విభాగంలో కాంట్రాక్టు పద్ధతిలో పని చేస్తున్న ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ బాలల పరిరక్షణ విభాగం కాంట్రాక్టు ఉద్యోగులు మంగళవారం ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో బాలల పరిరక్షణ విభాగం జిల్లా అధికారి సైదులు, అలివేలు, నాగరాణి, సరిత, మురళి, ప్రతిభ, స్వాతి, హరిబాబు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయం


పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : రాష్ట్రంలో మూడోసారి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని ఎన్నారం మాజీ సర్పంచ్ దేశపాక లక్ష్మీనర్సుతో పాటు పలువురు నాయకులు మంగళవారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన వివిధపార్టీల నాయకులు కార్యకర్తలు స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. నకిరేకల్‌లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమాను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మెట్టు మహేందర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు కొండూరు శంకర్, ఉపసర్పంచ్ పలుసం భిక్షం, దేశపాక మల్లయ్య పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారిలో కడారి సత్తయ్య, చంద్రయ్య, ఆరెళ్ల లింగమ్మ, కళమ్మ, రేణుక, మల్లయ్య, సామ రవీందర్‌రెడ్డి, ఇస్తారి, యాదిరెడ్డి, నాగరాజు, శ్రీను, రమేష్, లక్ష్మణ్ ఉన్నారు.

మునుగోడులో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం


కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న పీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి

చౌటుప్పల్: రానున్న ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామని పీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి, అక్రమాలపై విసుగు చెందిన ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించేందుకు సిద్ధమయ్యారన్నారు. చౌటుప్పల్ మండల పరిధిలోని ఎనగండితండాకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 9ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజల జీవనం దిగజారిందన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నందున తాయిలాల రూపంలో కొత్త పథకాలను తెరపైకి తెస్తున్నారన్నారు. మరోసారి ప్రజలను మోసగించేందుకు బీఆర్ఎస్ చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొడతామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్, మండల, మున్సిపల్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహగౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాదగోని శేఖర్, అంగోతు శ్రీనివాస్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు గడువు పొడిగించాలని వినతి

రామన్నపేట : గృహలక్ష్మి పథకం దరఖాస్తు గడువును పొడగించాలని కోరుతూ సీపీఎం మండలకమిటీ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లాకార్యదర్శ వర్గ సభ్యుడు మేక అశోక్‌రెడ్డి, కమిటీ సభ్యుడు జెల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, వైస్ఎంపీపీ ఉపేందర్, నర్సింహాచారి, అంజయ్య, హన్మంత్, బాలరాజు, వేముల సైదులు, సోములు, వెంకటేశ్వర్లు అక్బర్ పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : గృహలక్ష్మి పథకం దరఖాస్తు గడువు పొడగించాలని వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అతహర్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ నెల 30 వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలన్నారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి


మాట్లాడుతున్న హరిశంకర్ గౌడ్

యాదగిరిగుట్ట రూరల్: కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సుధగాని హరిశంకర్ గౌడ్, వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, పడాల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని దాతర్‌పల్లి, రాళ్లజనగాం, మహబూబ్‌పేట, చొల్లేరు, మర్రిగూడెం, లప్పానాయక్ తండాల్లో నిర్వహించిన బీజేపీ బూత్‌స్థాయి సమావేశాల్లో పాల్గొని మాట్లాడారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తో అన్నివర్గాల ప్రజల సమస్యలు తీరతాయన్నారు. అనంతరం రాళ్లజనగాం గ్రామానికి చెందిన లక్ష్మీ అనారోగ్యంతో బాధపడుతుండగా సుధగాని హరిశంకర్ ఫౌండేషన్ తరుపున రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్, అచ్చయ్య, పుల్లె నరేష్, కిషన్ నాయక్, సత్యనారాయణ, జహంగీర్, రత్నమ్మ రాజు పాల్గొన్నారు.

బాలల సంరక్షణ అందరి బాధ్యత

ఆలేరురూరల్ : బాలల సంరక్షణ అందరి బాధ్యత అని సీడీపీఓ చంద్రకళ అన్నారు. పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మానవ హక్కుల క్లబ్ ఆధ్వర్యంలో మానవ హక్కులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉమారాణి, హెచ్ఎం నారాయణ, రవీందర్‌నాయక్, ఉభయ రాష్ట్రాల కో ఆర్డీనేటర్ అంబేద్కర్, మమత, సోమనర్సయ్య, పూల నాగయ్య, శేఖర్, బాలమణి, సంగీత, రవీంద్రచారి, యశోద పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మోత్కూరు : సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ ఏమిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి.ప్రభ జస్టిస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కదారు నర్సింహ రెడ్డి, లెక్చరర్లు బి.వెంకట్ రెడ్డి, ఎన్.సతీష్, లింగస్వామి, విజయలక్ష్మి, సుజాత, శ్యాం, పురుషోత్తంరెడ్డి, నర్సింహ్మ, అంజయ్య, లావణ్య పాల్గొన్నారు.

జర్నలిస్ట్ జహీరుద్దీన్ అలీఖాన్‌కు నివాళి


గద్దర్, జహీరుద్దీన్ చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న టీయూడబ్ల్యూజే నాయకులు

భువనగిరిటౌన్ : సియాసత్ ఉర్దూ పత్రిక మేనేజింగ్ ఎడిటర్, జర్నలిస్ట్ జహీరుద్దీన్ అలీ ఖాన్ మృతికి సంతాపంగా భువనగిరి ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని ప్రిన్స్ చౌరస్తా వద్ద ఆయన చిత్ర పటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ముస్లిం జేఏసీ నాయకులు ఖాజామోహినోద్దీన్ , ఫారూఖ్, సుజాఉద్దీన్ , ఇంతియాజ్, వెంకటేష్, అతహర్, జావిద్ ఖాద్రి, ఇబ్రహీం,ఆబిద్ అలీ, అమీన్,ఇస్తియాక్, రషీద్, ఫసియోద్దీన్, ఇసాక్,వాహేద్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

జహిరుద్దీన్‌అలీఖాన్ మృతి తీరని లోటు

జర్నలిస్టు జహిరుద్దీన్‌అలీఖాన్ మృతి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ మజహర్‌పాషా అన్నారు. మంగళవారం భువనగిరిలో మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటాకి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు షరీఫ్, రఫియొద్దీన్, ప్రమోద్‌కుమార్, వెంకటేష్, నర్సింహ, ప్రదీప్ పాల్గొన్నారు.

టీయూడబ్ల్యూజే జిల్లా కమిటీ ఆధ్వర్యంలో..

ప్రజా యుద్ధనౌక గద్దర్, ప్రముఖ జర్నలిస్టు జహీరుద్దీన్ మృతికి సంతాపంగా మంగళవారం రాత్రి స్థానిక బాబు జగ్జీవన్‌రాం చౌరస్తా వద్ద టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు యంబ నర్సింహులు, టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి పోతంశెట్టి కర్ణాకర్, హరిబాబు, మల్లేశం, కుమార్, లక్ష్మీనారాయణ, సురేష్, బాలకృష్ణ, సత్యనారాయణ పాల్గొన్నారు.

మోత్కూరు : సియాసత్ ఉర్దూ దిన పత్రిక మేనేజింగ్ డైరెక్టర్ జహిరుద్దీన్ అలిఖాన్ మృతికి సంతాపం తెలుపుతూ మంగళవారం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎస్.ఎన్.చారి, ప్రదీప్‌శర్మ, కె.నర్సిరెడ్డి, జహంగీర్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

రామన్నపేట : విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఆందోళన కార్యక్రమానికి సంబంధించి వాల్‌పోస్టర్‌ను మంగళవారం ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ సంఘం సీనియర్ నాయకుడు వెంకట్‌రెడ్డి, రవికుమార్, బోయ రాములు, బొడ్డుపల్లి రాములు, సిలువేరు అనిల్‌కుమార్, లింగయ్య, బొక్క వెంకట్‌రెడ్డి, కట్ట మల్లయ్య, క్రిష్ణ, క్రిష్ణయ్య, కిషన్, లలిత, శ్రీలత, యోగితాబాలి, చైతన్యభారతి, మంగమ్మ, అండాలు, విద్యారాణి, రాధిక, అనురాధ, రవికిరణ్, హైమావతి, శ్రీదేవి, పుష్పలత వసంతాదేవి పాల్గొన్నారు.

సీహెచ్‌సీని వంద పడకల ఆస్పత్రిగా మార్చాలి

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలోని సీహెచ్‌సీని వంద పడకల ఆస్పత్రిగా మార్చాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని ఈ కార్యక్రమంలో పట్టణ, మండల అధ్యక్షుడు గొట్టిపాముల శ్రీనివాస కనకయ్య, సహాయ కార్యదర్శి బొడ్డు ఆంజనేయులు, పరుశరాములు, జానమ్మ, లింగం, నర్సింహులు, ప్రవీణ్, జంగ సరళ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఉచిత వైద్యశిబిరం

చౌటుప్పల్ : మండల పరిధిలోని పంతంగి గ్రామంలోని జీఎమ్మార్ టోల్‌ప్లాజా సిబ్బందికి మంగళవారం జీఎమ్మార్ వరలక్ష్మీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యురాలు స్వాతి జీఎమ్మార్ ప్రతినిధులు నాగేశ్వర్‌రావు, సంతోష్, బానుప్రసాద్, రామకృష్ణ, సాంబ, లాలయ్య, సిద్దార్థ, శ్రీనివాస్ ఉన్నారు.

రఘునాథపురంలో..

రాజాపేట : మండలంలోని రఘునాథపురం గ్రామంలో హాండ్ ఆఫ్ హోప్, గాస్పల్ చర్చి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్, ఉప సర్పంచ్ పల్లె ప్రవీణ్ గౌడ్, సంస్థ ప్రతినిధులు రాజు, సుకుమార్, దేవయ్య, ఏసుపాదం, తిమోతి, మార్కు, విల్సన్ పాల్గొన్నారు.

గుండె జబ్బులపై అవగాహన

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలోని స్థానిక పద్మావతి గార్డెన్‌లో కిమ్స్ సన్ షైన్, పారడైస్ వారి ఆధ్వర్యంలో మంగళవారం గుండె జబ్బులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్నపిల్లల గుండె వైద్య నిపుణులు డాక్టర్ ప్రభాకర్, కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ జనరల్ మేనేజర్ చందర్, శివకుమార్, శ్రీనివాస్, కొరుటూరి భిక్షపతి, రంగయ్య, మురహరి పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ

వలిగొండ : మండలంలోని వర్కట్ పల్లికి చెందిన గంధమల్ల వినోద్ కుమార్‌కు జ్యోతిరావు పూలే ఓవర్సీస్ స్కీం నుంచి మంజూరైన రూ.10లక్షల చెక్కును మంగళవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో పైళ్ల రాజవర్ధన్ రెడ్డి, తుమ్మల వెంకట్ రెడ్డి, మద్దెల మంజుల, ఎమ్మె లింగ స్వామి, భిక్షపతి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పిలాయిపల్లి గ్రామానికి చెందిన దోసపాటి శివరాజ్‌కు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ. 3లక్షల చెక్కును మంగళవారం ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ హరీష్‌యాదవ్, ఎంపీటీసీ సుమలత లక్ష్మణ్‌గౌడ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం

మోత్కూరు : తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన రాంప్రసాద్‌ను మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. సన్మానించిన వారిలో ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరిరెడ్డి, నాయకులు మలిపెద్ది మల్లారెడ్డి, మందుల సురేష్, గుండు శ్రీను, తొంట నరేందర్, శ్రీశైలం పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

చౌటుప్పల్ : పట్టణంలోని రాజీవ్‌స్మారక భవన్‌లో మంగళవారం జరిగిన యూత్‌కాంగ్రెస్ సమావేశంలో యూత్ కాంగ్రెస్ మండల కమిటీని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాదగోని శేఖర్ ప్రకటించారు. ఉపాధ్యక్షుడిగా జొన్నగంటి మహేష్, ముద్దం చింటు, ఏళ్ల మురళి, సిలివేరు సాయి, ప్రధానకార్యదర్శులుగా తీగుళ్ల రాఘవేంద్ర, బోయ ఆనంద్, ప్రచారకార్యదర్శిగా మెరుగు సాయికుమార్, కార్యదర్శులుగా ఊదరి నర్సింహ, కరంటోతు రాజు, ఎన్నికయ్యారు. సమావేశంలో ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహ, భార్గవ్, రమేష్, నర్సింహ, శ్రీను పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యువజన సంఘం అధ్యక్షుడిగా శ్రీను

గుండాల : మండల కేంద్రంలో అన్నెపర్తి యువజన సంఘం నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా దొపాటి బక్కయ్య, అధ్యక్షుడిగా అన్నెపర్తి శ్రీను, ఉపాధ్యక్షులుగా అన్నెపర్తి భిక్షం, యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా అన్నెపర్తి ఆంజనేయులు, కోశాధికారిగా అన్నెపర్తి ఉపేందర్, ప్రచార కార్యదర్శిగా అన్నెపర్తి యాదగిరి, పల్లెర్ల శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులుగా అన్నెపర్తి ఉపేందర్, సైదులు, మధు, ప్రభు, పవన్, పరమేష్, దొపాటి ప్రసాద్, యాదగిరి పలువురు యువకులు తదితరులు పాల్గొన్నారు.

చేనేత ఐక్య వేదిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా సంతోష్

ఆలేరురూరల్ : జాతీయ చేనేత ఐక్య వేదిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఆలేరు పట్టణానికి చెందిన దాసి సంతోష్‌ని నియమిస్తూ మంగళవారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మాదా రాజు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి


వలిగొండ : సైకిల్ యాత్రకు స్వాగతం పలుకుతున్న నాయకులు

వలిగొండ : విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమరభేరి సైకిల్ యాత్ర మంగళవారం వలిగొండకు చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 21న చలో కలెక్టరేట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. సమస్యలు పరిష్కారం కాకపోతే ప్రగతి భవన్ ముట్టడిస్తామన్నారు. కార్యక్రమంలో వనం రాజు, అనిల్ కుమార్, స్వామి, కాల్కురి రాంచంద్ర, ఆంజనేయులు, సురేష్, వేముల నాగరాజు, శివ, రాజు, రాజు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

చౌటుప్పల్ : చౌటుప్పల్‌లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్ల పరిరక్షణ కోసం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన సైకిల్ యాత్ర మంగళవారం పట్టణ కేంద్రానికి చేరింది. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మేడబోయిన మమత, జిల్లా అధ్యక్షుడు బుర్ర అనిల్, కార్యదర్శి వనం రాజు, మండల కార్యదర్శి పల్లె శివకుమార్, పల్లె మధుకృష్ణ, నాయకులు రాజు, శివ, జలెందర్, ఉదయ్, వెంకటరమణ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి

యాదగిరిగుట్ట రూరల్: బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి జరుగుతుందని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు వంటేరు సురేష్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ప్రజలకు వాటర్ క్యాన్‌లు పంచితే ఓట్లు పడవని, అభివృద్ధి సంక్షేమ పథకాలతోనే నిరుపేదలకు లబ్ధి చేకూరుతుందన్నారు. మాసాయిపేట గ్రామంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో ఎలాంటి అనుమతులు లేకుండా కాంగ్రెస్ నాయకుడు బీర్ల అయిలయ్య వాటర్ క్యాన్‌లను పంపిణీ చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు.

టెస్కోను నిర్వీర్యం చేసేందుకు కుట్ర

రామన్నపేట : చేనేత సంఘాల మాదిరిగానే టెస్కో సంస్థను నిర్వీర్యం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రాపోలు నర్సింహ ఆరోపించారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ బలోపేతం చేసిన చేనేత సంఘాలకు ప్రభుత్వం పదేళ్లుగా ఎన్నికలు నిర్వహించకుండా నిర్వీర్యం చేస్తుందన్నారు.

చేనేత కార్మికులు తీసుకున్న రుణాలు మాఫీ చేయాలి

భూదాన్‌పోచంపల్లి : చేనేత కార్మికులు తీసుకున్న రుణాలు మాఫీ చేయాలని బహుజన ప్రజాశక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్ అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ చేనేత రంగంపై ఆధారపడి లక్షలాది చేనేత కార్మికులు జీవనోపాధి పొందుతున్నారన్నారు. కార్మికులు తయారు చేసిన వస్త్రోత్పత్తులను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, సబ్సిడీపై ముడిసరుకు అందివ్వాలని కోరారు. చేనేతపై విధించిన జీఎస్టీని ఎత్తివేయాలని, పోచంపల్లి ఇక్కత్ డిజైన్లను ప్రింట్ చేసి విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కొనసాగుతున్న సమ్మె

సాక్షి నెట్‌వర్క్ : తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారం కొనసాగింది. సమ్మెకు పలువురు నాయకులు మద్దతు తెలిపి మాట్లాడారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతనం రూ.20వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.


భువనగిరి : సమ్మెలో పాల్గొన్న పంచాయతీ కార్మికులు


మోత్కూరు : సమ్మెలో పాల్గొన్న పంచాయతీ కార్మికులు


భూదాన్‌పోచంపల్లి : సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడుతున్న కొండమడుగు నర్సింహ

యాదవ సత్రం నిర్మించాలి

భువనగిరి : యాదగిరిగుట్టలో యాదవ సత్రాన్ని కేటాయించడంతో పాటు భువనగిరి పట్టణ కేంద్రంలో యాదవ భవనాన్ని నిర్మించాలని కోరుతూ శ్రీ కృష్ణయాదవ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు వినతిపత్రం అందజేశారు. మంత్రిని కలిసిన వారిలో కమిటీ జిల్లా అధ్యక్షుడు పుట్ట వీరేశం, వెంకటేష్ యాదవ్, సుధాకర్, గోవర్ధన్, స్వామి, చంద్రశేఖర్, రమేష్, ఆంజనేయులు ఉన్నారు.

డీఈఓ నారాయణరెడ్డికి వినతి

భువనగిరి : ఆలేరు మండలంలోని శ్రీనివాసపురం గ్రామ పరిధిలో గల జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్‌కు ఇచ్చిన అదనపు బాధ్యతలను తొలగించాలని కోరుతూ మంగళవారం టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డీఈఓ నారాయణరెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మిరియాల దామోదర్,మెతుకు సైదులు తదితరులు పాల్గొన్నారు.